# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 20 మే, 2025 | పేజీలు : 08


## 'ప్రజావాణి' అర్జీల పరిష్కారంపై దృష్టి

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. 69 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

### అప్పుల బాధతో ఇంటి నుండి
## వెళ్లిపోయిన కుటుంబం..

### లేఖను స్వాధీనం చేసుకున్న పోలీసులు
### ప్రత్యేక బృందాలతో దర్యాప్తు : ఎసిపి మధు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** అప్పుల వారి వేధింపులు ఎక్కువైనాయి...నాకు డబ్బులు ఇచ్చేవారు ఇవ్వటం లేదు..తాను ఇచ్చే వాళ్లకు వడ్డీలు కట్టలేకపోతున్నా..అని లేఖ రాసి కుటుంబసమేతంగా ఇంటి విడిచి వెళ్లిన సంఘటన సిద్దిపేట జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. సిద్దిపేట వన్‌టౌన్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి. సిద్దిపేట ఖాదర్‌పురాకు చెందిన వీరబత్తిని బాలకిషన్, భార్య వీరబత్తిని వరలక్ష్మి, కుమారుడు శ్రావణ్‌కుమార్, కుమార్తేలు కావ్య, శిరీషలు నివాసముంటున్నారు. శనివారం వీరబత్తిని బాలకిషన్ కుటుంబసభ్యులు ఇంట్లోనే సెల్ ఫోన్ వదిలిపెట్టి వెళ్లిపోయారు.రెండు రోజుల పాటు బాలకిషన్ కుటుంబం కోసం బంధువులు వెతికిన ఆచూకి లభించకపోవటంతో సోమవారం వీరబత్తిని సంతోష్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే వీరబత్తిని బాలకిషన్ ఇంట్లో వదిలిన లేఖను పోలీసులకు అందేచేశారు. ఈ సంఘటన విచారణలో భాగంగా సిద్దిపేట ఏసిపి మధు, వన్‌టౌన్ సిఐ వాసుదేవరావు హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఇటినుండి వెళ్లిపోయిన బాలకిషన్ కుటుంబం కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో పరిశోధన చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే వారి ఆచూకి కనుగొని కేసు మిస్టరీని చేధిస్తామని ఏసిపి తెలిపారు.



### 22న వరంగల్ రైల్వేస్టేషన్
## పునః ప్రారంభం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్**

కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద 25 కోట్ల నిధులచే చేపట్టిన వరంగల్ రైల్వే స్టేషన్ పునఃప్రారంభానికి సిద్ధమైందని అసిస్టెంట్ కమర్సియల్ మేనేజర్ (సికింద్రాబాద్) ఐఎస్ఆర్ మూర్తి అన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ లో సోమవారం విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గతంలో వరంగల్ రైల్వే స్టేషన్ ను 21 కోట్ల నిధులతో ఆధునీకరించామని, తిరిగి ఇటీవల మరో 25 కోట్లతో స్టేషన్‌లో అన్ని ప్లాట్‌ఫామ్‌లు, పై కప్పులు, లిఫ్ట్ లు, ఎస్కులేటర్లు, ఎలక్ట్రికల్ పనులు అధునీకరించినట్లు తెలిపారు. జనరల్ వేయిటింగ్ హాల్, ఏ సి వెయిటింగ్ హాల్, వి ఐ పి లాంజ్, కోచ్ రిజర్వేషన్ బోర్డ్స్, ట్రైన్ టైమింగ్ బోర్డు, వైఫైతో పాటు స్టేషన్ బయట వాహనాల పార్కింగ్ షెడ్, గార్డెనింగ్, అత్యంత అధునాతన కలర్ లైటింగ్ సిస్టమ్, వికలాంగుల కు ప్రత్యేక దారి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రైల్వే స్టేషన్ భవనాన్ని ఈ నెల 22న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారని తెలిపారు.వరంగల్ స్టేషన్ మాస్టర్ కె.సారయ్య, చీఫ్ కమ్మర్సియల్ ఆఫీసర్ రాజగోపాల్,ఆర్‌పిఎఫ్, సిఐ శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## త్రివేణి సంగమంలో పోటెత్తిన భక్తులు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం**

దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం పుణ్యక్షేత్రం లో త్రివేణి సంగమ తీరాన నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరా లు 5వ రోజు సోమవారం పుష్కర స్నానాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో కాళేశ్వరానికి చేరుకున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా ప్రాంతాల నుండి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు పుష్కర ఘాట్ తీరానికి చేరుకోవడంతో పుష్కర ఘాట్, త్రివేణి సంగమ తీరంమంతా కుంభమేళాను తలపించింది. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ పరిసరాలు,క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. కలెక్టర్ రాహూల్ శర్మ ఉదయం నుండి సరస్వతి ఘాట్ లో పారిశుద్ధ్య, స్నానాలు ఘాట్లు పరిశీలించారు. ఘాట్ల వద్ద పరిశుభ్రత పాటించాలన్నారు. భక్తులు వినియోగించిన ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్‌లలో వేయాలని సూచించారు.భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

### భక్తుల సేవలే లక్ష్యంగా పనిచేస్తున్నాం
### ఉత్సవ కమిటీ అధ్యక్షులు మోహన్ శర్మ

భక్తులకు సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని సరస్వతి పుష్కర ఉత్సవ సమితి అధ్యక్షులు మోహన్‌శర్మ అన్నారు. సౌక ర్యాలను మంత్రి శ్రీధర్‌బాబు అందుబాటులోకి తెచ్చారన్నారు. క్యూలైన్ భక్తుల కోసం రోజూ లక్ష వాటర్ బాటి ల్లను, లక్ష మజ్జిగ ప్యాకెట్లను నేటి నుండి అందుబాటులోకి తెచ్చినట్లు మోహన్ శర్మ తెలిపారు. కాశీపండితులచే నవరత్న హారతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### పలువురు ప్రముఖుల పుష్కర స్నానాలు

త్రివేణి సంగమ తీరంలో హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింగరావు సతీ సమేతంగా పుష్కర స్నానం ఆచరించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ సరస్వతి పుష్కరాల్లో పాల్గొని త్రివేణి సంగమంలో పుష్కర పుణ్య స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.



# పంటల్లో రసాయనాల వాడకాన్ని తగ్గించాలి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** పంటల్లో రసాయనాల వాడకాన్ని తగ్గించి పంటను ఉత్పత్తి చేయాలని వరంగల్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ బి. రాజు, డాక్టర్ స్వాతి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల వరంగల్ శాస్త్రవేత్తలు సోమవారం హసన్‌పర్తి మండలం ముచ్చెర్ల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు తక్కువ యూరియా వాడకం, సాగు ఖర్చుని తగ్గించుకోవడం, అవసరం మేరకు రసాయనాల వినియోగం, రైతు సోదరులు రశీదులను భద్రపర్చుకోవడం వల్ల ఉపయోగాలు, పంట మార్పిడి వల్ల ప్రయోజనాలను వివరించారు. వీటితోపాటు ముచ్చెర్లలోని వివిధ పంటల్లో పోషక యాజమాన్యం, సస్య రక్షణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భాస్కర్, వరంగల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు నందిని, మానస, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌ఒసి అందజేత



**ప్రజాపక్షం/కాజీపేట :** కాజీపేట బాపూజీ నగర్ కి చెందిన దిడ్డి నిర్మల మోకాలు చికిత్స కోసం నిమ్స్ హాస్పిటల్ లో చేరడంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆమెకు చికిత్స కొరకు రూ.1,00,000 ఎల్ఓసీ మంజూరు చేయించి సోమవారం ఎమ్మెల్యే బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితురాలి కుటుంబ సభ్యునికి ఎమ్మెల్యే ఎల్ఓసీ కాపీ అందజేశారు.ఈ సందర్భంగా చికిత్స కొరకు ఎల్ఓసీ మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక నాయకులు సిరిల్ లారెన్స్, దొంగల కుమార్, ఇప్ప శ్రీకాంత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఒబిసి అసెంబ్లీ ఇన్‌చార్జిగా తురాయి రజిని

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** నేషనల్ ఓబీసీ హనుమకొండ,వరంగల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిగా వరంగల్ బ్యాంక్ కాలనీకి చెందిన తురాయి రజినిని నియమిస్తూ ఓబిసి నేషనల్ కమిటీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి, నేషనల్ ఓబీసీ కమిటీ వైస్ చైర్పర్సన్ శ్రీనివాసచారి సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి ఓబీసీ ఇన్చార్జి గా నియమించడం పట్ల తురాయి రజిని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. హనుమకొండ,వరంగల్ నియోజకవర్గాలలో ఓబిసి ల బలోపేతానికి కృషి చేస్తూ తాను నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన ఓబీసీ కమిటీ పెద్దలకు,హనుమకొండ,వరంగల్ నియోజకవర్గ ఓబిసి బంధుమిత్రులకు రజనీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# గంగసాని రఘుపాల్‌రెడ్డి మృతి పట్ల సంతాపం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, అఖిల భారత శాంతి స్నేహ సంఘీభావ సంఘం రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యులు, జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం గబ్బెట గ్రామానికి చెందిన గంగసాని రఘుపాల్ రెడ్డి(83)) అనారోగ్యంతో హైదరాబాదులో ఆదివారం ఆకస్మికంగా మృతి చెందడం పట్ల భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. రఘుపాల్ కుటుంబం మొత్తం కమ్యూనిస్టు పార్టీ కుటుంబమేనని, చిన్ననాడే కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులై అంకితభావంతో ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర నిర్వహించారని తెలిపారు. నిస్వార్థ ప్రజా నాయకుడిగా జీవితాంతం ప్రజా సంక్షేమం కోసం పోరాడిన రఘుపాల్ తన భౌతికకాయాన్ని వైద్య విద్యార్థులకు ఉపయోగపడేందుకుగాను వైద్య కళాశాలకు అప్పగించాలని కోరిన కోరిక మేరకు వారి కుటుంబ సభ్యులు బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్‌కి అప్పగించారన్నారు.వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని, వారి ఆశయాల సాధనకు కృషి చేయడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదని వెంకట్రాములు, తదితరులు పేర్కొన్నారు.

# గిరిజనుల సమస్యలు పరిష్కరించరేమి?



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** గిరిజన సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు మహేందర్ నాయక్ మాట్లాడుతూ తండా పంచాయితీలను రెవన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, తండా అభివృద్ధికి బోర్డులు ఏర్పాటుచేయాలని, గిరిజన రైతులకు రైతు భరోసా ఎకరాకు రూ.10వేలు చొప్పున సంవత్సరానికి రెండు పర్యాయాలు వ్యవసాయ సీజన్‌లోనే సకాలంలో ఇవ్వాలన్నారు. తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ బిక్షపతి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, నాయకులు మోహన ప్రకాశ్, రమేష్ పాల్గొన్నారు.

# సహకార శక్తి పెంపొందించేందుకు కృషి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** గ్రామీణ ప్రజల్లో సమిష్టిగా పొదుపు చేయు అలవాట్లు ప్రవేశపెట్టి సంఘటితంగా సహకార శక్తిని పెంపొందించడం కోసం స్వకృషి ఉద్యమం పనిచేస్తుందని దుగ్గొండి పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అన్నారు. నర్సంపేట మండలంలోని చంద్రయ్య పల్లి గ్రామంలోని చంద్ర పురుషుల పొదుపు సంఘం 19 వార్షిక మహాసభ సంఘ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. 2024 జనవరి నుండి 2025 మార్చి నెల వరకు సంఘంలో జరిగిన లావాదేవీలు,ఆస్తుల వివరాల పట్ల నివేదిక రూపంలో అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ప్రవేశపెట్టారు. ముఖ్య అతిథులుసమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ సంఘం సమర్థవంతమైన సేవలు అందించడం ద్వారా సభ్యుల ఆర్థిక, సాంఘిక స్థితిని మెరుగుపరుస్తామని పేర్కొన్నారు.ఆర్థిక అవసరాలను తీర్చడం కోసం స్వకృషి ఉద్యమ పొదుపు సంఘాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. అనంతరం ఉత్తమ సంఘసభ్యునిగా ఎన్నికైన వరగంటి ప్రవీణ్ రెడ్డి, ఉత్తమ పాలకవర్గ సభ్యులు భాషబోయిన రాజు, ఉప్పుల రాజు, బానోతు రమేష్,కందుల శ్రీనివాస్ గౌడ్‌లకు జ్ఞాపికలతో సన్మానించారు. అనంతరం సంఘం నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా కందుల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా వడ్డేపల్లి మృత్యుంజయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మహమ్మద్ ఉస్మాన్ ప్రకటించారు. చంద్రయ్యపల్లిలో సహకార వికాససంస్థఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చంద్ర పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా వరుసగా పదవసారి ఎన్నికయ్యారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు బానోతు రమేష్, భాషబోయిన రాజు, పాక రాజయ్య, సలపాల ప్రభాకర్, భాషబోయిన చరణ్ రాజ్,మామిడిఐలయ్య,ఉప్పులరాజు ఉన్నారు.

# ప్రజలకు కరెంట్ కష్టాలు లేకుండా చేస్తాం

## ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రజలకు కరెంట్ కష్టాలు లేకుండా చేయడమేకాంగ్రెస్ లక్ష్యం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని జగన్నాథపల్లి గ్రామంలో సుమారు రెండు కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 33/11 కె.వి. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనుల కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికి నాణ్యమైన విధ్యుత్ అందిచడమే లక్ష్యం అని అన్నారు.నూతన సబ్ స్టేషన్ నిర్మాణంతో గ్రామంలో హై ఓల్టేజ్ సమస్యలు తీరుతాయని అన్నారు. త్వరితంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు,సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తొలగించేందుకు విద్యుత్ ఉపకేంద్రాని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఉపకేంద్రం ద్వారా చుట్టుపక్కల గ్రామాల వారికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ సబ్ స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ బిక్షపతి,తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, ఏ ఈ లు రాజశేఖర్, రవళి,టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు జాటోత్ హామ్య నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,ఆకుల సురేందర్ రావు, యూత్ అధ్యక్షుడు కళ్యాణ్,నంగునూరి అశోక్,మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్దన్ రెడ్డి,పెండ్లి మహేందర్ రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్, ఎండీ నయీమ్,మాందాటి సుదర్శన్ రెడ్డి,ఎ ండీ ఆఫ్రోజ్,ఎండీ మహిముద్,రంగా రెడ్డి, యాకుబ్ నాయక్, కృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

# బిటెక్ విద్యార్థినికి విద్య ఫౌండేషన్ చేయూత



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** వడ్డేపల్లిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ కు సమీపంలో నివాసం ఉంటున్న కోమల్ల భవ్య శ్రీ విద్యార్థినికి కళాశాల లైబ్రరీ ఫీజు నిమిత్తం రూ. 10,000 లను విద్య ఫౌండేషన్ సభ్యురాలు వేదాంతం లక్ష్మి అందజేశారు. తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, హైదరాబాదు లో బిటెక్ రెండవ సంవత్సరం చదువుచున్న నిరుపేద విద్యార్థి భవ్య శ్రీ ఆర్థిక పరిస్థితులను గమనించి ఈ మేరకు సహాయం అందించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి ఫౌండేషన్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు వెల్దండి లీల, టి. నర్సింగరావు, కాంచనపల్లి అనిత కొక్కుల కృష్ణ, కూరపాటి రమేష్, వసంత తదితరులు పాల్గొన్నారు

# చిరుధాన్యాలతోనే ఆరోగ్యం

## రికార్డ్ సర్వీసెస్ సొసైటీ అధ్యక్షులు కుసుమ సురేష్




**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** చిరుధాన్యాలు ప్రతినిత్యం ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అనేక వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించవచ్చునని రికార్డ్ సర్వీసెస్ సొసైటీ అధ్యక్షులు కుసుమ సురేష్ అన్నారు. ఆదివారం సాయంత్రం హనుమకొండ ఎక్సైజ్ కాలనీ రాజీవ్ పార్కులో ప్రముఖ సామాజికవేత్త మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్జ ముఖ్య అతిథిగా పాల్గొన్న చిరుధాన్యాల ప్రాముఖ్యత లాభాలు అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉండి తీసుకున్న ఆహారం ఆలస్యంగా జీర్ణమయ్యే గుణము ఉన్న మిల్లెట్స్ తీసుకోవడం వల్ల అనేక సమస్యల నుండి దూరం కావచ్చునని అన్నారు. మిల్లెట్ కుకింగ్ ఎక్స్‌ఫర్ట్ కుసుమ కవిత మాట్లాడుతూ అనేక పోషక విలువలు ఉన్న వివిధ రకాల మిల్లెట్స్ ఉత్పత్తులు వారి మిల్లెట్ హబ్ లో ఉంచినట్లు తెలిపారు. త్వరలో అవసరం ఉన్నవారికి వారి ఆర్డర్ పై లంచ్ బాక్స్ లు కూడా ఇళ్లకు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ కాలనీ బాధ్యులు అశోక్ రెడ్డి, శ్రీనివాసులు, భాను, పెండ్లి ఉపేందర్ రెడ్డి, సంపత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు అనేక రకాల మిల్లెట్స్ తో తయారుచేసిన రుచికరమైన పదార్థాలను ఉచితంగా పంపిణీ చేశారు. పిల్లలు మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఈ స్వీట్స్ ని రుచి చూసి ఆనందం వ్యక్తం చేశారు.

# వాసన్ ఐ కేర్ ప్రారంభం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ నగరం నడిబొడ్డున వాసన్ ఐ కేర్ హాస్పిటల్ అత్యధిక సౌకర్యమైనఆధునిక టెక్నాలజీతో అందరికీ డాక్టర్ రతన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా సోమవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ హాస్పిటల్‌లో గ్లోకోమ, డయాబెటిక్, రెటినోపతి. ఆకుప్లాస్టిక్, సమస్య లను కార్డియా అలర్ట్ వంటి రోగాలను గుర్తించి నయం చేయగల శిక్షణ పొందిన వైద్యులు ఉన్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ హాస్పిటల్ పునర్ ప్రారంభం సందర్భంగా ఈనెల 25న 5వేల విలువగల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. 2013లో ప్రారంభమైన వాసన్ ఐ కేర్ డాక్టర్ రాజకుమార్ ఆధ్వర్యంలో సేవలు అందించారు. వైద్యులు డాక్టర్ సర్దార్ ఏమీ కాన్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్స్ సీనియర్ వెంకటనరసయ్య, డాక్టర్ ప్రమీల, డాక్టర్ ఉదిత్, స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లుడిని చంపిన కేసులో నిందితుల అరెస్ట్

## వివరాలు వెల్లడించిన డిఎస్‌పి తిరుపతిరావు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** అల్లుడిని కత్తితో పొడిచి చంపిన కేసులో నిందితులు అత్త మామ,భార్యను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. డిఎస్‌పి తిరుపతిరావు కథనం ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ధర్మారం తండాకు చెందిన బానోత్ వీరన్న తన కూతురు మౌనికకు 9సంవత్సరాల క్రితం బలార్షకు చెందిన లకావత్ బాల అనే వ్యక్తితో వివాహం చేశాడు. వారికి ఇద్దరు కుమారులు జన్మించారు. వారు గత 5సంవత్సరాల నుండి భార్యభర్తలు ఇద్దరూ హైద్రాబాద్‌లో పని చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాల భార్య వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందనే విషయంలో భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతూ ఉన్నక్రమంలో మృతుడు బాల భార్య మౌనిక ధర్మారం తండాలోని తన తల్లిదండ్రుల ఇంటికి వచ్చింది. ఈ విషయంలో ఈనెల 17న సాయంత్రం మృతుడు లకావత్ బాల తన భార్య అక్రమ సంబంధం విషయంలో గొడవ పడుతుండగా ఇంతలో భార్య, అత్త మామలు అతని కళ్ళల్లో కారం చల్లి చేతులతో కొట్టి, మామ బానోత్ వీరన్న కత్తితో మృతురాల ఛాతి ఎడమ వైపు పొడవగా రక్తస్రావంతో గాయాలతో ఉన్న బాలను అంబులెన్స్‌లో మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి బాల మృతి చెందడంతో మృతుడి భార్య, అత్తమామలపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి తిరుపతిరావు తెలిపారు.ఈ కేసులో నిందితులను అరెస్ట్ విషయంలో ప్రతిభ కనపర్చిన మహబూబాబాద్ రూరల్ సిఐ పి.సర్వయ్య, కేసముద్రం ఎస్‌ఐ జి.మురళీధర్, పిఎస్‌ఐ కె.రవికిరణ్, సిబ్బంది ఐలయ్య, రాజు,వెంకన్న, రాజేందర్‌ను జిల్లా ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని నాంచారిమడూరు గ్రామ శివారు రెడ్డి గార్డెన్‌లో సోమవారం కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, జిల్లా పరిశీలకురాలు కూచన రవళిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అంకితభావంతో పని చేస్తున్నామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకంతో యువతను బలోపేతం చేస్తున్నామన్నారు. పదవుల విషయంలో అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందని ఎవరు అధైర్యపడవద్దన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోశ్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు జాటోతు నెహ్రూనాయక్, కిశోర్‌రెడ్డి, డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, ఎర్రబెల్లి రాఘవరావు, గంజి విజయపాల్‌రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, మేకల కుమార్, కందాడి అశోక్‌రెడ్డి, వెంకటనారాయణగౌడ్, రామచంద్రయ్య, సురేందర్‌రెడ్డి, నర్సయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, రాజేశ్‌నాయక్, ఉష, ప్రశాంతి, మల్లేశంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌యాదవ్, లక్ష్మణ్, అభిరామ్ పాల్గొన్నారు.

# సీపీఐ మండల కార్యదర్శిగా జువారి రమేష్ ఎన్నిక



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండలంలోని ముఖ్యం తండా గ్రామ అవుసల తండాకు చెందిన జువారి రమేష్ కమ్యూనిస్టు పార్టీలో కీలకమైన క్రియ శీల సభ్యునిగా పనిచేస్తూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు ఆందోళనలు ప్రజలతో మమేకమైన రమేష్‌ను ఈనెల 18న మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో జరిగిన 4వ మహాసభలో పార్టీ మండల కార్యదర్శిగా 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి తెలిపారు. రమేష్‌తో పాటు 15 మందితో కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండల సహాయ కార్యదర్శిగా పెండ్యాల సమ్మయ్య, కమిటీ సభ్యులుగా ఎండీ యాకూబ్ పాషా, గట్టుమల్లు, బుచ్చయ్య, జాఫర్, అజయ్, దూడయ్య, సాయిలు, సతీష్, కుమార్, శోభ, సమ్మయ్య, నరహరి, ఎన్నుకోవడం జరిగింది.

# కౌశిక్‌రెడ్డికి ప్రజాదరణ లేకనే ప్రభుత్వంపై ఆరోపణలు



**ప్రజాపక్షం/ కమలాపూర్ :** ప్రజల్లో తమకు పెరుగుతున్న ఆదరణ చూసి బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఓర్వలేక పోతున్నాడని, దాంట్లో భాగంగానే నిరాధారపు ఆరోపణలు చేసి మరోసారి సోషల్ మీడియాలో హైలెట్ కావాలని చూస్తున్నాడని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం కమలాపూర్ మండల పరిధీలోని ఉప్పల్, గూడూరు, భీంపెల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. అనంతరం కమలాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. మండల పరిధీలోని 36 మంది లబ్ధిదారులకు రూ. 14,45,000 విలువ చేసే సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.... పదెళ్ళ బిఆర్‌ఎస్ పార్టీ అనేక స్కాములు చేస్తే ఏడాదిన్నరలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే స్కీములను ప్రవేశపెట్టి ప్రజల ఆదరణ పొందిందని అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో త్వరలో 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చూడుతున్నామని తెలిపారు. కరీంనగర్ సాక్షిగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, రెండెళ్ళు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా పని చేసి కనీసం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కూడా పంచలేని అసమర్ధుడు కౌశిక్ రెడ్డి అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించిందని, అవి ప్రారంభ దశలో ఉన్నాయని, ఆధారాలు కావాలంటే నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపట్టిన గ్రామాల్లో పునాది వరకు నిర్మించారని, వారికి లక్ష రూపాయల వరకు సహయం కూడా అందిందని కావాలంటే ఆ గ్రామాలకు వెళ్ళి చూడోచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రవీందర్, మార్కెట్ డైరెక్టర్లు, మండల స్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్‌ఎస్‌యుఐ మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ రాపర్తి సోమయ్య, కార్యదర్శి రాజు మాట్లాడుతూ సుందరయ్య ఆశయాలను ముందుకు పోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, వడ్లకొండ సుధాకర్, శ్రీను, రేణుక,పెద్ద రాములు, నరసింగం, చిరంజీవి, అనిల్, బాబు ఉన్నారు.

# భారత సైన్యానికి అండగా దేశ ప్రజానీకం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న భారత సైన్యానికి అండగా దేశ ప్రజానీకం ఉంటుందని పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో తమ ప్రాణాలను పనంగా పెట్టిన జవాన్లకు అండగా మీ వెంటే మేమున్నామంటూ రాజకీయ పార్టీలకు అతీతంగా జనగామలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ భారత సైన్యం తమ ప్రాణాలను పనంగా పెట్టి ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేసిందన్నారు. భవిష్యత్తులోను దేశంకోసం సైన్యం ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కల్నల్ డా. బిక్షపతి, డా. ఆరుట్ల దశమంతరెడ్డి, బీజేపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, ఉపాధ్యక్షులు ఉడుగుల రమేష్, కేవీఎల్‌ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి పూజలు చేసిన ఎర్రబెల్లి, బండ ప్రకాష్

**ప్రజాపక్షం/పాలకుర్తి :** మండలంలోని వల్మిడి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయం నూతన స్థిర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు తాము ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పి నవీన్‌కుమార్, పార్టీ నాయకులు శ్రీనివాసరావు, నల్ల నాగిరెడ్డి, అశోక్‌రెడ్డి, వేణు, సైదులు, సోమయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని పలు గ్రామాలలో నూతన వధువరులను సోమవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేకరి చిట్యాల యాకయ్య మంగేశ్వరిల కుమారుడు చిట్యాల రఘురవళిల వివాహ అనంతరం యాకయ్య ఇంటికి వెళ్లి నూతన వధువరులను ఆశీర్వదించారు. అదేవిధంగా మండలంలోని పెద్దతండా (బి)కి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు హుస్సేన్ కూతురి వివాహ వేడుకలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నవీన్, నాయకులు నాగిరెడ్డి, శ్రీనివాసరావు, బాలు, కళింగరావు, గాంధీ నాయక్, కరుణాకర్‌రెడ్డి, పరుశరాములు, తదితరులున్నారు. అనంతరం లక్ష్మినారాయణపురం గ్రామంలో మృతిచెందిన సోమక్క కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేకరి చిట్యాల యాకయ్య మంగేశ్వరి దంపతుల కుమారుడు చిట్యాల రఘు రవళి వివాహ వేడుకల సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీలో యాకయ్య స్వగృహంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు రాఘవరావు, యాకాంతరావు, పట్టణ అధ్యక్షుడు నాగయ్యలన్నారు.

# దుర్గామాత ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** దుర్గామాత ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని సింగరేణి రెస్క్యూ స్టేషన్ లో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దుర్గామాత ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో దిన దిన అభివృద్ధి చెందాలని కోరారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** రాబోయే స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల్ రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్,బిజెపి పార్టీలకు చెందిన కార్యకర్తలు మూడు కళ్యాణ్, బానోత్ వెంకటేష్, గుగులోత్ నరేష్, లావుడ్య, ప్రశాంత్, కునుసోత్ వరణ్, బానోత్ శ్రీకాంత్, బానోత్ దినేష్, లావుడ్య సతీష్, అజ్మీరా శశికాంత్, కునుసోత్ రెడ్డి, కునుసోత్ మోహన్‌లు తదితరులు బిజెపి మండలాధ్యక్షుడు రాధారపు అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల్ రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి కండువా కప్పి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని, రాబోయే స్థానిక ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించి మెజార్టీ స్థానాలలో బిజెపి అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డ మీద బిజెపి జెండా ఎగురవేస్తామని తెలిపారు.

## మద్యానికి బానిసై ఒకరు మృతి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం మండలంలోని బోనకొల్లూరులో జరిగింది. ఎస్ఐ హమీద్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన భైర మహేష్ (33) మద్యానికి బానిసై పని చేయకుండా డబ్బులు ఖర్చు చేసేవాడు. సోమవారం ఉదయం 9గంటల ప్రాంతంలో చింతల కుంట వద్ద మృతదేహం ఉందని సమాచారం అందించడండంతో అతని కుటుంబ సభ్యులు వచ్చిచూడగామహేష్‌గా గుర్తించారన్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హమీద్ వెల్లడించారు.

## సుందరయ్య నేటి తరానికి ఆదర్శనీయం



ప్రజాపక్షం/బచ్చన్నపేట: అణగారిన వర్గాల అభ్యున్నతికోసం, భూమికోసం, భుక్తికోసం మాతృదేశ విముక్తి కోసం నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించి భూస్వామ్య వ్యవస్థలను బద్దలు కొట్టి పేద ప్రజలకు భూములు పంచిపెట్టిన గొప్ప వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల ఇంచార్జి సుంచు విజేందర్ అన్నారు. సోమవారం సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సీపీఎం మండల కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, నాయకులు రవీందర్‌రెడ్డి, ఎల్లయ్య, రాజు, రాములు,ఎల్లయ్య, మనోహార్, మురళి, రవి, భ్యా, శిరీష, సుహాసిని, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాపక్షం/కమలాపూర్: మండలంలోని మాదన్నపేట గ్రామంలో నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కాంట్రాక్టర్ పనులు చేయించారని అట్టి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు గీత పారిశ్రామిక సహకార సంఘం మాదన్నపేట అధ్యక్షులు రఘుపతి తెలిపారు. సిజిపి గ్రాండ్ ఎండోమెంట్ శాఖ ద్వారా 12 లక్షల రూపాయలు మంజూరు కాగా నాణ్యత పాటించకుండా నాసిరకం సరుకులతో అసంపూర్తిగా నిర్మాణం చేశారని, అందుకు కాంట్రాక్టర్ ఎంబి రికార్డ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ చంద్రమౌళి, చీకట్ల నారాయణ, కత్తి రమేష్, కొత్తకొండ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బాబు



ప్రజాపక్షం/ నర్సంపేట : ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద సుందరయ్య చిత్ర పటానికి సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు, కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కుల సూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను కామ్రేడ్ పిఎస్ అని పిలిచే వారన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపారని, స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడన్నారు. సుందరయ్య భార్య కూడా సీపీఐఎంలోని ముఖ్య నాయకురాలుగా, తెలంగాణ ప్రజల పోరాటం దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాసిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు అన్నారు. పేదల నిత్యవసర అవసరాలు తీర్చేందుకు పట్టణం నుండి తన సైకిల్ పై నిత్యవసర వస్తువులు తెచ్చి గ్రామంలో పేదలకు పంపిణీ చేశార న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, బేంబెలి మలహల్ రావు, కలకోట అనిల్, ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, రుద్రరపు లక్ష్మి, నాయకులు జగన్నాధం, కార్తిక్, గణిపాక ఇంద్ర, యాక లక్ష్మి, ఎల్లయ్య, సంతోష్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తరతరాలకు స్ఫూర్తిదాయకం సుందరయ్య జీవితం



ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి: సుందరయ్య జీవితం మహా ఉన్నతమైనదని, అన్ని తరాలకు కూడా ఆయన జీవితం మార్గదర్శకంగానే ఉంటుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. సోమవారం సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం రామ సురేందర్ భవన్‌లో సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రంగయ్య గారు మాట్లాడుతూ సుందరయ్య బాల్యం నుండే అభ్యుదయ భావాలను పునికి పుచ్చుకున్నారన్నారు. నెల్లూరు జిల్లా అలగాని పాడులో ఒక భూస్వామ్యకుటుంబంలో పుట్టారన్నారు. తన పేరు సుందర రామిరెడ్డి అయితే పేరు చివరన రెడ్డి అనే దానిని తీసివేసి సుందరయ్య గా ప్రసిద్ధి చెందారన్నారు. వ్యవసాయ కార్మికుల కోసం కూలీ సంఘాలను ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం పోరాడినారన్నారు. ప్రజలందరికీ విద్య, వైద్యం, రైతులకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు, కార్మికుల శ్రమకు తగ్గ వేతనాలు కావాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలంటే కమ్యూనిస్టు పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని ఆ పార్టీ కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వలదాసు దుర్గయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, గున్నాల ప్రభాకర్, అప్పాజీ వాణి, మాదాసి దివ్య, ఎస్‌కే ఇస్మాయిల్, ఎండి జుబేదా, జీవన్, కిరణ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర



ప్రజాపక్షం/గణపురం:ఆపరేషన్‌సిందూర్ విజయం నేపథ్యంలో, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు, ప్రశంసలు తెలుపుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం ఆర్ ఎంపి. పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నడిగోటి రాములు ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యన్న హాజరయ్యారు. 150 అడుగుల త్రివర్ణ పతాకం తో అనంతపురం గణపురం మండల కేంద్రం లోని సాయిబాబా టెంపుల్ నుండి గణపురం ఎన్టీఆర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యన్న మాట్లాడారు. మాజీ జెడ్పిటిసిలు మోటపోతుల శివ శంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య,మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్, మండల సమైక్య ఏపిఎం ఇమామ్, భూపాలపల్లి జిల్లా ఆర్ఎంపి పి.ఎం.పి అసోసియేషన్ చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ, ఎథిక్స్ కమిటీ చైర్మన్ కూతురు రమణ,జిల్లా కోశాధికారి దొడు రమేష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ దూలం కుమార్, రాష్ట్ర నాయకులు వైనాల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, కోశాధికారి అజ్మత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య ఆశయ సాధనకు కృషి



ప్రజాపక్షం/ తొర్రూరు : బడుగు బలహీన నిరుపేదల ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శప్రాయుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సీపీఎం తొర్రూరు మండల పార్టీ కార్యదర్శి ఎండి.యాకూబ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని సీపీఎం మండల కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యాకూబ్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం, వారి జీవన విధానం మెరుగుపడాలని వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తన జీవితం మొత్తం కూలీల కోసం, దేశంలోని నిరుపేద ప్రజల కోసం అంకితమిచ్చి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి దేశ ప్రజల కోసం పిల్లలను కూడా కనకుండా తన జీవితాన్ని మొత్తం దేశానికి అంకితం ఇచ్చాడని, ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. ఉపాధి హామీపై కేంద్ర ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందని, ఈ విధానాలపై భవిష్యత్తులో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు జమ్ములు శ్రీను, మార్క సాంబయ్య, దొనక దర్గయ్య, పార్టీ సభ్యులు తాళ్ల వెంకటేశ్వర్లు, పెరుమాళ్ల మధుబాబు, బండారి కొండయ్య, వరలక్ష్మి, శోభ, శ్రీలత, షమీన, అమీనా తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జీలుగు విత్తనాల పంపిణీ

ప్రజాపక్షం/ కమలాపూర్: నేటి నుండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా జీలుగు విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఎం. రాజ్ కుమార్ తెలిపారు. జీలుగు విత్తనాలు కొనుగోలు చేసేవారు పట్టా పాస్ పుస్తకం, ఆధార్‌కార్డ్ జిరాక్స్ కాపీతో తమ గ్రామానికి చెందిన ఏఈఓలను సంప్రదించి టోకెన్ తీసుకోని విత్తనాలను పొందవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పింగిలి ప్రదీప్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం

ప్రజాపక్షం/ కమలాపూర్:మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆంజనేయ స్వామి దర్శించుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పింగిలి ప్రదీప్ రెడ్డి రూ. 10వేల 116 రూపాయలు ఆలయ అభివృద్ధి కోసం అందజేశారు. గ్రామస్తులు ప్రదీప్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులతో పాటు గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ మోటార్లను భద్రపరుచుకోండి

### కమలాపూర్ సిఐ హరికృష్ణ

ప్రజాపక్షం/ కమలాపూర్:మండలంలోని పలు గ్రామాలలో ఉన్నటువంటి వ్యవసాయ బావులు, వాగులు, ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ వద్ద ఉన్నటువంటి మోటార్ కాపర్ వైర్ల కోసం కొంతమంది దుండగులు టార్గెట్ చేస్తూ మోటార్లను ధ్వంసం చేసి కాపర్ వైర్లు అపహరించుకోని వెళ్తున్నారని రైతులు అప్రమత్తంగా ఉండి అట్టి మోటార్లను భద్రపచుకోవాలని కమలాపూర్ సిఐ హరికృష్ణ రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు ఈ విషయాన్ని గమనించి అప్రమత్తంగా ఉండి ప్రస్తుతం వ్యవసాయ పనులు లేనందున మోటార్లను భద్రపరుచుకోవాలని కోరారుమండలంలో వ్యవసాయ పొలాలు, వాగులు, ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ కాలువల వద్ద అనుమానస్పద స్థితిలో ఎవరైనా కనిపిస్తే పోలీస్ స్టేషన్ కి లేదా 100కి కాల్ చేసి సమాచారం అందించాల్సిందని తెలిపారు.

## నేడు తాడిచర్లలో వైద్య శిబిరం

ప్రజాపక్షం/మల్హర్: మండల కేంద్రమైన తాడిచర్ల లో నేడు పాత గ్రామపంచాయతీ దగ్గ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి అన్నారు. ఉచిత వైద్య పరీక్షల్లో బిపి, షుగర్, జిఆర్‌బిఎస్, ఈసిజి, గుండె సంబంధించిన పరీక్షలు, కంటి పరీక్షలు చేయబడును. గ్రామంలో నివసించే ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నానని వారు అన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ప్రజాపక్షం/గణపురం: 40 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. సోమవారం మండల కేంద్రం లోని ప్రొబెల్ మోడల్ హైస్కూల్ లో 1985–1986 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. సమావేశానికి ముందుగా వందేమాతరం తో ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన గురువు లచే నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను సన్మానించి విద్యార్థులందరూ 40 సంవత్సరాల క్రితం చదివిన స్మృతులు నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రొబెల్ మోడల్ హై స్కూల్ డైరెక్టర్ ల్యాదల యాదగిరి గౌడ్ అధ్యక్షత వహించగా మారగాని శ్రీనివాస్ గౌడ్, యంసాని రాజన్న, ముల్కనూరు రవి,మిరియాల రత్నయ్య ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు, గురువులు వారి పరిచయాలు వారి కుటుంబ జీవనం భవిష్యత్తు గురించి చర్చించుకున్నారు.



# వైభవంగా... శ్రీ వేణుగోపాల స్వామి వివాహ రథోత్సవం



భక్తులతో పోటెత్తిన వర్గల్ పురవీధులు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రసిద్ధ వర్గల్ శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి విమాన రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సోమవారం తెల్లవారు జామున వేద పండితుల మంత్రోశ్చరణలు, భక్త జనుల జయ జయ ద్వానాల మధ్య రథప్రతిష్ట నిర్వహించి శ్రీ రుక్మిణి సత్యభామ సహిత శ్రీ వేణుగోపాల స్వామి వారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన విమాన రథంపై ఆదిష్టింపజేశారు. ఉదయం 8 గంటల వరకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోగా, అనంతరం వర్గల్ పురవీధుల్లో శ్రీ వేణుగోపాల స్వామి వారిని ఊరేగించారు. కాగా హనుమాన్ భక్తుల భజనలు, నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకోగా, ఈ కార్యక్రమాల్లో పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, మాజీ జెడ్పిటిసిలు సుధారాణి ప్రభుదాస్ గౌడ్, బాలు యాదవ్, మాజీ ఎంపీపీలు లతా రమేష్ గౌడ్, బాగానోల్ల మోహన్, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు రాఘవరెడ్డి, ఆలయ ధర్మకర్త రాం రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామ దేవతల కృపతోనే పల్లెలు సుభిక్షం



**ప్రజాపక్షం/పాపన్నపేట :** గ్రామ దేవతల కృపతోనే పల్లెలు సుభిక్షంగా ఉన్నాయని, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, పట్లోళ్ల శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బాచరంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన తో పాటు రుగ్యతాండ, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు లోక్య నాయక్ కూతురు వివాహానికి హాజరై మండల్ నాయకులతో కలిసి వధూవరులను ఆశీర్వదించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదల అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని. సకల శుభాలు కలగాలని. ఎల్లమ్మ తల్లికి మొక్కుకున్నారు. అంతకుముందు పాపన్నపేటలోని టీ స్టాల్ లో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు కార్యకర్తలు నాయకులతో కలిసి టీ త్రాగరు. దీంతో కార్యకర్తలు హ్యాపీగా ఫీల్ అయ్యారు. వారి సాధ బాదకాలు వారితో చెప్పుకున్నారు. మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సోములు, మాజీ ఎంపీపీ సొంగ పవిత్ర దుర్గయ్య, మాజీ ఆలయ చైర్మన్ లు బాలా గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, విజయ తిరుపతిరెడ్డి, లక్ష్మీ అంటోని, మల్లేశం, వెంకట్, రాములు, శ్రీనాథ్ రావు, బాబా గౌడ్, నాయకులు వెంకటేశం, సాయి రెడ్డి, ఎకోబా పంతులుకేషన్, భుజంగ రెడ్డి, రాము గుప్తా, కృష్ణ, ఈశ్వర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లుట్లలో సీసీరోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీసీరోడ్లకు రూ. 10లక్షల నిధులు విడుదల అయ్యాయని, సోమవారం పనులు ప్రారంభించడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ యువనాయకులు బుర్ర మురళీగౌడ్ అన్నారు. మంత్రి దామోదరరాజనర్సింహా ఆదేశాల మేరకు నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా ఆధ్వర్యంలో ఈ నిధులు విడుదల కావడం జరిగిందని, గ్రామస్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారి నగేశ్, పిల్లి ముధు, పెద్దపులి సతీశ్, బాసంపల్లి నర్సింలు, తలారి హనుమంతు, గుల్లయ్యగారి రవీందర్, సంద్ర విష్ణు, ఈరన్ లచ్చయ్య తదితరులు ఉన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంత



**ప్రజాపక్షం/కొల్చారం :** దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని రంగంపేట్ ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి భక్తులకు సూచించారు. సోమవారం మండల కేంద్రమైన కొల్చారంలో స్వామి శిష్యుడు సిరిమామిడి పాండు రంగాచారి పద్మ దంపతులు భక్తి భావంతో శివాలయంలొ గ్రామ పురోహితులు కొలాచల శ్రీనివాస్ శర్మ, హర్ష వర్ధన్ శర్మ వేదమంత్రముల మధ్య శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి పాదపూజ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం పాదపూజ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ శ్రీమాధవానంద సరస్వతి స్వామి వారు భక్తులనుద్ధేషించి మాట్లాడుతూ కృతజ్ఞత యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ పాద పూజ. గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ అభ్యాసం చేయడం ఆచారం. సంస్కృతంలో, పద పదం పాదం లేదా పాదాలను సూచిస్తుంది. గురు మూర్తి, గురువు యొక్క మూర్తీభవించిన రూపం, ధ్యానం (ధ్యానం) యొక్క మూలం మరియు సారాంశం. గురుకృపా, గురువు యొక్క దయ మరియు కరుణ స్వాతంత్ర్యానికి ప్రారంభ కారణం కృతజ్ఞత యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ పాద పూజ. గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ అభ్యాసం చేయడం ఆచారం. సంస్కృతంలో, పద పదం పాదం లేదా పాదాలను సూచిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, వడ్ల ప్రభాకర్, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, ర్యాగల్ల వీరయ్య, రాజిరెడ్డి, అశోక్, బొజ్జ వెంకటరమణ, దశరథ, రాములు అశోక్, అశోక్, రితిన్, తమ్మలి అనంతరాజ్, విఠల్, నవీన్, బొజ్జ వీరేశం, నర్సిములు, సంతోష్, రామానుజం, మల్లయ్య, రామాగౌడ్, కొండల్ రావ్, పోచయ్య, నారాయణ, సిద్దిరాములు, బూదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్గల్ క్షేత్రంలో... ప్రతాప్ రెడ్డి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రసిద్ధ వర్గల్ శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి విమాన రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరమని పేర్కొన్నారు. భగవన్నామ స్మరణతో మానసిక ప్రశాంతత దక్కుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిపై స్వామివారి కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దేవగణిక నాగరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ గణేష్, రమేష్ గౌడ్, రాఘవరెడ్డి, వెంకట్రాంరెడ్డి, కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో... ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, దీంతో కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలు పడిగాపులు కాస్తున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గజ్వేల్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులు, సంబంధిత అధికారులతో మాట్లాడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ పుణ్యమా అని ప్రాజెక్టుల నిర్మాణంతో వేల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి రాగా, ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ప్రారంభంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా ధాన్యం రాశులు కనిపిస్తుండగా, సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఆరోపించారు. అంతేగాకుండా వర్షంతో ధాన్యం తడిసి అన్నదాతలు కుదేలవుతుండగా, తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటించిన సంబంధిత మంత్రి అమలులో మాత్రం పట్టించుకోవడంలేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో హమాలీలు, బార్ధాన్, లారీల కొరతతో ఆరుగాలం కష్టించి పండించిన రైతులు కుదేలవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేతలు గుంటుకు రాజు, మర్కంటి కనకయ్య, మల్లేశం, ప్రవీణ్ పాల్గొన్నారు.

## అంబలి పంపిణీ కేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రసిద్ధ వర్గల్ శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కీలక ఘట్టమైన స్వామివారి విమాన రథోత్సవం పురస్కరించుకొని వర్గల్ జెడ్పిటిసి సభ్యులు బాలు యాదవ్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ప్రారంభించగా, 20 వేల మంది భక్తులకు పైగా అంబలి పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉత్సవాల్లో ప్రతి ఏటా అంబలి పంపిణీని చేపడుతుండగా, భక్తులకు చలువనిస్తూ ఆకలి తీర్చడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## వర్గల్ క్షేత్రంలో... ఎంఎల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రసిద్ధ వర్గల్ శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కీలక ఘట్టమైన స్వామి వారి విమాన రథోత్సంవ పురస్కరించుకొని స్వామివారికి ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే స్వామివారి విమాన రథోత్సవంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్, డాక్టర్ గణేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులు నైపుణ్యాలపై ఆలోచన చేయాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** వేసవి శిక్షణ శిబిరాలు ముగింపు సందర్భంగా సోమవారం రోజున ఎంఈఓ సంగని యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులలో సెల్ ఫోన్లకు టీవీలకు విద్యార్థులు దూరంగా ఉండాలని యోగా, చిత్రలేఖనం, ఆటలు, నృత్యాలు, సంప్రదాయ క్రమశిక్షణ అను శాసనం అలవాటు పడడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రాజు, రోజా, ప్రణయ్, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/రేగోడు :** రేగోడు మండలంలో నినూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయం వద్ద సోమవారం ఇసుక లారీ ఖాళీ చేస్తున్న సందర్భంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు మీని జెసిబి డ్రైవర్‌కు కరెంటు షాక్ తగిలికింద పడటంతో తీవ్ర గాయాలు అయినాయి హుటాహుటిన నారాయణఖ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ వేలాడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి విద్యుత్ సమస్యలపై చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## హనుమాన్ భక్తులకు భిక్ష

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ధూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామంలో హనుమాన్ మాలధారణ స్వాములకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ ముదిరాజ్ భోజన భీక్ష ప్రాసాదం అందించారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు చొప్పరి వరలక్ష్మి సాగర్ ముదిరాజ్ ఇంట్లో భజన, పాటలతో హనుమాన్ నామస్మరణలతో ప్రత్యేక పూజలు భజన నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి వరలక్ష్మి సాగర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. స్వాముల రాక తమకు సంతోషంగా ఉందని, వారి ఆశీర్వాదాలు తమకు, గ్రామానికి ఎళ్ల వేలలా ఉండాలని కోరారు.

## డిటిఫ్ ఉపాధ్యక్షులుగా రాములు

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఫ్) సిద్దిపేట జిల్లా శాఖ నూతన కమిటీ ఎన్నికలు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.లింగారెడ్డి ఆద్వర్యంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో ధూల్మిట్ట మండలం బైరాన్‌పల్లి నృత పాఠశాల ఉపాధ్యాయులు కొలుపుల రాములు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఫ్) సిద్దిపేట జిల్లా శాఖ ఉపాధ్యక్షులుగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.లింగారెడ్డి ఓప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డీటీఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొలుపుల రాములని మండల విద్యాశాఖ అధికారి మీనాంజనేయులు, మరియు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## హనుమాన్ ఆలయంలో శివలింగ పూజ

**ప్రజాపక్షం/ జిన్నారం :** ఊట్ల హనుమాన్ ఆలయంలో గణపతి పూజ ,పరమశివుడి పూజ, అంజనేయ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం, పూలమాలలతో పుష్పాభిషేకం, దూపం , నైవేద్యాలు, మొదలైన పూజ కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. సోమవారం కార్యక్రమానికి సహకరించిన ఊట్ల మాజీ సర్పంచ్ జింకల రవీందర్ బత్తుల మహేందర్ ఆలయ కమిటీ తరుపున వారికి దన్యవాదములను స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ నీరుడి సాయిబాబా, వైస్ చైర్మన్ బుష్ ,కృష్ణ, ఆలయ కమిటీ డైరెక్టర్లు జుర్లు పర్వాతాలు చాకలి శ్రీనివాస్ ,వడ్ల శ్రీనివాస్ చారి భక్తులు పాల్గొన్నారు.

## చలం మహిళల సమస్యలను చూపెట్టిన విధానం అమోహం

**ప్రజాపక్షం/నెక్కొండ:** గుడిపాటి వెంకటచలం అసలు పేరు కానీ అందరూ పిలిచే పేరు చలం, ఇతను ఒక మహోన్నతమైన రచయిత, వేదాంతి ,సంఘసంస్కర్త, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన అతి ముఖ్య వ్యక్తుల్లో చలం ఒకరు, చలం రచనలు చాలా వరకు స్త్రీ మూర్తుల జీవితాలను వారి ఇతివృత్తంగా చేసుకొని ఉంటాయి. ముఖ్యంగా సమాజంలో ప్రస్తుతం నిత్యం మహిళా మూర్తులు ఎదుర్కొంటున్న, ఎదురయ్యే, శారీరక, మానసిక హింసలు, వాటిని వారు నిత్యజీవితంలో ఎలా ఎదుర్కొంటున్నారు, అనే విధానాలను తన రచనల ద్వారా ప్రజలు చర్చించుకునే విధంగా ఉండేవి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తన నవల ద్వారా అందించిన సేవలను గుర్తు చేశారు.

## ఇందిరమ్మ ఇల్లు కోసం ఫిర్యాదు చేసిన లబ్ధిదారుడు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని వర్ధన్నపేటకు చెందిన ఈరెలి స్వరూప, శ్రీనివాస్ అనే లబ్ధిదారుడు సోమవారం కలెక్టరేట్ ల్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్లు నాకు మంజూరు అయినందని తమకు మున్సిపల్ కార్యాలయం వర్ధన్నపేట నుండి కమిషనర్ ఫోన్ ద్వారా తెలుపగా 7వ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి సుజాత, పాలకుర్తి సారంగపాణి కి కమిటీ సభ్యులకు నేను పైసలు ఇవ్వలేదని నా పేరును రద్దు పరచిన దాని గురించి కలెక్టర్ కు పిరియదు చేసింట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో లభిపొందిన వారు ఏలికట్టే రాధిక, గడ్డం సునీత, మంద సంధ్య అను వాళ్ళకు మరల అందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నా యొక్క పేరును ఇందిరమ్మ ఇండ్ల లిస్టు నుండి తొలగించారని, ఎవరు రూ. 50,000 డబ్బులు ఇస్తే వారి పేర్లనే పాలకుర్తి సారంగపాణి, కమిటీ సభ్యులు వారియొక్క పేర్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఉన్నత అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని తెలిపారు. పాలకుర్తి సారంగపాని ఈ విషయమై వివరణ కోరగా ఇందిరమ్మ కమిటీకి, తమకు ఎలాంటి సంబంధం లేదని బదులిచ్చారు.

# నిర్లక్ష్యం ఖరీదు ఒక నిండు ప్రాణం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** డ్రైవింగ్ నేర్చుకోవాలనే ఆతృత ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. ప్రభుత్వ నిబందనలను విస్మరిస్తూ కారుకి ఎల్ బోర్డు లేకుండా బయటకు వచ్చి పిల్లలు ఆడుకుంటున్న గ్రౌండ్‌లో అజాగ్రత్తగా కారు ను నడపి ముక్కు పచ్చలారని పదేండ్ల బాలుడిని కారుతో డీ కొట్టిన సంఘటన అమీన్ పూర్ లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని నర్రే గూడెం నివాసి శేఖర్ (40) ప్రైవేటు ఉద్యోగం చేస్తూ తమ కుటుంబంతో నివసిస్తున్నాడు. ఆదివారం సాయంత్రం శేఖర్ కూతురు ఏక వీణ (14) కుమారుడు మణిధర్ వర్మ(10) ఇద్దరు కలిసి నర్రేగూడెం గ్రౌండ్‌లో ఆడుకుంటున్నారు. అదే సమయంలో నవ్య కాలనీలో నివాసం ఉంటున్న మహేశ్వరి ఆమె భర్త రవి శేఖర్‌తో కలిసి తమ కారులో డ్రైవింగ్ నేర్చుకోవడానికి గ్రౌండ్‌కు చేరుకుంది. కారు నేర్చుకునే సమయంలో తప్పకుండా ఎల్ బోర్డు ఉండాలనే నియమం తోపాటు శిక్షణ పొందిన ట్రైనర్‌తో కారు నేర్చుకోవాలన్న నిబందన సైతం పక్కన పెట్టి తన భర్తతో కలిసి గ్రౌండ్‌లో అజాగ్రత్తగా కారు నడపడంతో ఆ కారు ఆడుకుంటున్న పిల్లలపైకి దూసు కెళ్లింది. ఈ ప్రమాధంలో మణివర్మ (10) అక్కడిక్కడే మృతి చెందగా ,తీవ్రంగా గాయపడ్డ మృతుడి అక్కను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి శేఖర్ పిర్యాదు మేరకు నిందితులపై బీఎస్ఎస్ 106(1),125 (ఏ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అమీన్ పూర్ సీఐ నరేష్ వెల్లడించారు.

ప్రమాదంపై స్థానికులు అగ్రహంః

వేసవి సెలవులు కావడంతో చుట్టూ పక్కల పిల్లలు తమ తల్లి తండ్రులతో కలిసి సాయంత్రం వేళలలో నర్రె గూడెంలో ఖాళీ స్థలంలో పిల్లలు ఆటలు ఆడుకోవడంతో పాటు పెద్దలు వాకింగ్, వ్యాయం చేస్తుంటారని తెలిపారు. ఇలాంటి పబ్లిక్ ప్రదేశంలో కారు డ్రైవింగ్ కోసం వచ్చి నిర్లక్ష్యంగా కారును నడిపి ఒక నిందు ప్రాణాన్ని బలి తీసుకోవడం పట్ల అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అజాగ్రత్తతో డ్రైవింగ్ చేసి కారును పైకి నడపడంతో ప్రమాదం లో బాలుగు మృతి చెందడంతో పాటు అతని సోదరికి తీవ్ర గాయాలన్నాయని అదే ప్రదేశంలో మరికొంత మంది ఉంటే ప్రమాద తీవ్రత మరింతగా ఉండేదని దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం డ్రైవింగ్ శిక్షణ కోసం ప్రత్యేకంగా కొన్ని నిబందనలను ఏర్పాటు చేసిన వాటిని విస్మరిస్తూ పిల్లలు ఆటలాడుకుంటున్న సమయంలో డ్రైవింగ్ శిక్షణ కోసం రావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. డ్రైవింగ్ చేస్తున్న మహిళ నిర్లక్ష్యం ,అజాగ్రత్తగా అతివేగం వల్లనే నిందు ప్రాణం బలైందని ఆరోపిస్తున్నారు.

## రెండేళ్లలో ఆరు జాతీయ, అంతర్జాతీయ రికార్డులు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** రెండేళ్లలో ఆరు జాతీయ అంతర్జాతీయ రికార్డులు సాధించిన బుడతను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అభినందించారు. అతి చిన్న వయస్సులో ఆరు జాతీయ అంతర్జాతీయ స్థాయి రికార్డులు సాధించిన రుద్రాన్‌ను కలెక్టర్ అభినందించారు. జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీస్సులు అందించారు. ఈ బుడతడి కుటుంబ సభ్యులు సోమవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరును కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటే చిన్నప్పటి నుంచి ఆటలపై విద్యార్థులకు ఉవగాహనతో పాటు అవకాశం కల్పిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారని సూచించారు. రుద్రాన్‌రెడ్డి ఇప్పటి వరకు ఇప్పటి వరకు 47 నిమిషాలో 3.23 కిలోమీటర్ల దూరాన్ని ఏకకాలంలో నడిచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతం చేసుకున్నాడు. గంట వ్యవధిలో 4.29 కిలోమీటర్ల దూరాన్ని ఏకకాలంలో నడిచినందుకు గాను ఏషీయన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రాండ్ మాస్టర్ టైటిల్ ని కూడా సొంతం చేసుకున్నాడు. అదే సమయం అదే దూరానికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కూడా రుద్రాన్స్‌ను వరించింది. దాంతో పాటు కళామ్స్ వరల్డ్ రికార్డు కూడా ఈ బాలుడు చేజిక్కించుకున్నాడు. ఈ రికార్డులన్నిటికి ఆ చిన్నారి తాత నరేందర్ రెడ్డి ప్రోత్సాహనందించారు. రానున్న రోజుల్లో భారతదేశానికి నుంచి క్రీడాకారులను తయారు చేస్తామని కుటుంబ సభ్యులు కలెక్టర్ కి తెలిపారు.

## పెంచిన మద్యం ధరలను వెంటనే తగ్గించాలి

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** తెలంగాణ ప్రభుత్వం పెంచిన మద్యం ధరలను వెంటనే తగ్గించాలని బిఅర్ఎస్ పార్టీ అధికారప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అయన హుస్నాబాద్ లో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరల పెంపు పేదలపై మరింత భారం మోపడమేన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో బెల్టుసాపుల పెట్టి కూలి నాలి చేసుకుని తన కష్టంను మరిచి పోవడం కోసం మద్యం తీసుకొంటు కుటుంబాలను పోశించుకుంటున్న పేదవాడికి మరింత భారం మోపడం సరైంది కాదని అన్నారు. రాష్ట అదాయం కోసం మద్యం ధరలను పెంచడం మంచిదికాదని అన్నారు. ఎన్నిక సమయంలో అచరణకు సాధ్యం కాని హామీలను ప్రజలకు ఇచ్చి నేడు ఇష్టనురీతిగా ధరలను పెంచడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చలని డిమాండ్ ఛేశారు. హామీలు నేరవేర్చేవరకు పెంచిన మద్యం ధరలు తగ్గించే వరకు ప్రజల పక్షాణ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్‌ను సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** ట్రైనింగ్ ఎస్ఐభార్గవ్ ను సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయ్యాలని రెవ ల్యూషనరీసోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ అన్నారు. సోమవారం వర్ధనపేట మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ,సైదాపూర్ మండలం గొల్లగూడెం గ్రామం చెందిన దళిత యువకుడు బత్తుల మహేందర్ ను సైదాపూర్ ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్ చితక బాధడాన్ని రెవ ల్యూషనరీసోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. శీతాల పానీయాల వ్యాపారం చేసుకునే దళిత యువకుడు బత్తుల మహేందర్‌పై సైదాపూర్ ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్ఆ కారణంగా దాడి చేసి కులం పేరుతో దూషించి దళిత యువకునిపై సైకోగా ప్రవర్తించి కొట్టడం అమానుషమనీ అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ దళిత యువకుడు బత్తుల మహేందర్ బైక్ పై వెళుతుంటే డ్రంక్ అండ్ డ్రైవ్ చేశారు. అప్పుడే మహేందర్‌కు ఫోన్‌వస్తే మాట్లాడుతుండగా నేను మాట్లాడుతుండగా నీవు ఫోను మాట్లాడతావు రా అని చెంపలపై విపరీతంగా కొడుతుంటే అక్కడనే ఉన్న కానిస్టేబుల్ ఆకాష్ రెడ్డి మా సార్‌కు గౌరవం ఇవ్వవారా అని మా సార్ ముందు ఫోన్ మాట్లాడతావ్ రా అని లాటితో వీపుపై విపరీతంగా కొట్టడం మొదలుపెట్టాడు ఇలా 30 నిమిషాలు పాటు ఎస్ఐ భార్గవ్ తన సిబ్బందితో కలిసి మహేందర్‌ను విపరీతంగా కొట్టడమే కాకుండా మీ మాదిగ అంటూ బూతుపురాణం మొదలు పెట్టి తిడుతూ అవహేళన చేసి దళిత యువకుడు మహేందర్‌ను జైలుకు పంపుతామని బెదిరిస్తూ తనదే తప్పు అని మహేందర్ తో ఒక లేఖ రాయించుకున్నారు. అదే రోజు రాత్రి ఆస్పత్రిలో తల్లిదండ్రులు చేర్చగా చెవుల నుండి రక్తం రావడంతో ప్రైవేట్ ఆసుపత్రికి పంపారు. ఈ సమాజాన్ని మార్చవలసిన పోలీసు శాఖలో ఇలాంటి వారు ఉండడం బాధాకరమన్నారు ఇప్పటికైనా ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు సంయుక్త సభ వరంగల్ జిల్లా కన్వీనర్ చంద్రమౌళి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఏ దశలో ఎంత బిల్లు

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణలో నూతన ప్రభుత్వం అధికారంలోకి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటించారు. ఆదిశగా, ఆదర్శంగా, పారదర్శకంగా, గృహాలను మంజూరు చేయాలి నిర్మించాలనే ఆలోచనతో ప్రభుత్వం క్షేత్రస్థాయిలో తీవ్రమైన కసరత్తు చేస్తున్నది. అందులో భాగంగా సోమవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ దశల ఎంత బిల్లు ప్రభుత్వం ఇవ్వనున్నది. మొత్తం ఐదు లక్షలు ప్రభుత్వం నిర్మాణం ఏ దశలో ఎన్ని వేల రూపాయలు ఇవ్వ నున్నదో తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోషల్ మీడియాలో ఒక ప్రకటనను విస్తృతంగా గ్రామాలలో ప్రచారం చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి



**ప్రజాపక్షం/దుగ్గొండి:** ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. సోమవారం దుగ్గొండి మండలం రేఖంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తొందరగా ఇళ్లు పూర్తి చేసుకోవాలని సూచిచంఆరు. బిల్లులు వెంటనే చెల్లించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తామని లబ్ధిదారులతో కలెక్టర్ తెలిపారు. కావున లబ్ధిదారులు తొందరగా తమ ఇళ్లను పూర్తి చేసుకొని బిల్లులను దశల వారీగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఎంపీడీఓ లెక్కల అరుంధతి, హౌసింగ్ పీడీ గణపతి, డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్‌పి నిధులతో బోరు బావి ఏర్పాటు



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని శుక్రవారం దేవుడు ఆలయ ఆవరణలో జడ్పి నిధులతో ఏర్పాటు చేసిన బోరుబావిని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి సోమవారం ప్రారంభించారు. సందర్భంగా బోరుబావి నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నల్ల రాజన్న, ఏఎంసి డైరెక్టర్ నూతిపెల్లి రాజం, నాయకులు మల్లయ్య, ఆనంద్ గౌడ్, బండారి రమేష్, సురేష్, మహేందర్ తదితరులున్నారు.

## జోరుగా ఇసుక దందా



**ప్రజాపక్షం/మల్లాపూర్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేసినప్పటికీ పోలీసు, రెవెన్యూ అధికారుల అలసత్వంతో మండల వ్యాప్తంగా ఇసుక దందా జోరందుకుంది. మండలం లోని సాతారం, వేంపల్లి, వెంకట్రావుపేట, పెద్దవాగు నుంచి, పాతదామ్, రాజుపల్లి, వాల్గొండా గోదావరి నది నుంచి పగలు రాత్రి అనే తేడా లేకుండా వందలాదిగా ట్రాక్టర్లలో ఇసుక అక్రమరవాణా జరుగుతున్న అధికారులు మామూళ్లకు లోబడి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ కార్యాలయంలో అడపా దడపా పర్మిషన్ తీసుకుని అధికారుల అండదండలతో ఇసుక దందాను కొనసాగిస్తున్న పట్టించుకున్నా నాధుడే కరువయ్యారు. మండ ల స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేయకుండా ఇసుక అక్రమ దందాలు అడ్డుకోవాలని తీర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**ప్రజాపక్షం/శంకరపట్నం** : మండల పరిధిలోని కన్నాపూర్, ధర్మారం గ్రామంలోని వాలి సుగ్రీవ దేవాలయంలో సోమవారం సీతారామ కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితుల వేద మంత్రోచ్చరణాల నడుమ నిర్వహించారు. సీతారామ కల్యాణ వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యానారాయణ హాజరయ్యారు. కన్నాపూ ర్‌లో పెద్దమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపనలోపాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆధునిక హంగులతో కరీంనగర్ రైల్వే స్టేషన్

ఎసిఎం శివ ప్రసాద్

**ప్రజాపక్షం/కొత్తపల్లి** : ఆధునిక హంగులతో కరీంనగర్ రైల్వేస్టేషన్‌ను ఆధునీకరించినట్లు దక్షిణ మధ్య రైల్వే ఏసిఎం శివ ప్రసాద్ తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలంలోని తీగలగుట్టపల్లి రైల్వేస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ రైల్వే స్టేషన్ నుంచి ప్రతి రోజు సుమారు 700 మంది ప్రయాణికులు ప్రయాణిస్తారని చెప్పారు. గూడ్స్, బియ్యం, గ్రానైట్ రవణా ద్వా రా నెలకు రూ.ఆరు కోట్ల ఆదాయం సమకూరుతుందన్నారు. అమృత భారత్ పథకం కింద కరీంనగర్ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణానికి రూ.30 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకాన్ని 2023 ఆగస్టు నెలలో ప్రధాని మోడీ పనర్‌నిర్మాణ పనులను ప్రారంభించినట్లు చెప్పారు. అందులో భాగంగా ఆరు బుకింగ్ కౌంటర్లు, పే అండ్ యూజ్ మరుగుదొడ్లు, కాక్టైల్‌పార్క్, రెండులిఫ్టులు, రెండు ఎక్సలేటర్లు, నూతన భవన నిర్మాణం, రోడ్లు, డ్రైనేజీ, అంతర్గత పనులను



చేసినట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిం చా మని పేర్కొన్నారు. తెలంగాణలో కరీంనగర్, వరంగల్, బేగంపేట్ రైల్వే స్టేషన్లు అమృత భారత్ పథకం కింద అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎయిర్ పోర్టు న మూనా తరహాలో తయారు చేశామన్నారు. ఈ నెల 22న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభిస్తారని చెప్పారు. వర్క్ ఇంజనీర్ జానకి రెడ్డి, డివిజనల్ ఇంజనీర్ బిక్షపతి, కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ భానుచందర్, స్టేషన్ మేనేజర్ రవీందర్ తదితరులున్నారు.

## భూమి అక్రమంగా కబ్జా చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు



**ప్రజాపక్షం/కొత్తపల్లి** : ఇంటి పేరు, తండ్రి పేరు ఒక్కటే కావడంతో తమకు చెందిన భూమిని గ్రామంలోని రాజకీయ నాయకుడు అతని పేరుతో అక్రమంగా మార్చుకుని కబ్జా చేశాడని రేకుర్తి గ్రామానికి చెందిన అస్త పురం సమ్మయ్య సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకా రం రేకుర్తి గ్రామంలోని సర్వే నెంబర్ 126లో1.05ఎకరాల ప్రభుత్వ భూమి, సర్వే నెంబర్ 16లో 14 గుంటల భూమి తన తండ్రి అస్తపురం పోచయ్య తండ్రి రాజయ్య పేరున ఉందని తెలిపారు. తండ్రి మర ణానంతరం అస్తపురం మారుతి తండ్రి పోచయ్య అనే వక్తి అక్ర మ ంగా తమ భూమిని తనపేరిట మార్చు కుని కబ్జా చేశా దని ఆరోపించారు. అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకు ని తమ భూమికి హద్దులు నిర్ణయించి తన పేరిట పట్టా పాసు బుక్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈవిషయంపై అప్పటి కొత్తపల్లి తహసీల్దార్‌గా పనిచేసిన చిల్లా శ్రీనివాస్ భూమిని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అక్రమం గా వారిపేరిట పాస్‌బుక్ ఇప్పించాడన్నారు. దీంతో సంబంధిత వ్యక్తి రెండు చోట్ల రేకుల షెడ్లు నిర్మాణం చేశాడని ఆరోపిం చారు. ఈ విషయమై గ్రామంలో బహి రంగ విచారణ చేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. అక్రమం గా పట్టా పాసుబుక్ నమోదు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని భూమికి హద్దులు పెట్టించి తన పేరున పట్టాపాసు బుక్ ఇప్పించాలని కోరారు.

## చెరువులో వద్ద రెండు గ్రామాల మధ్య ఘర్షణ

ఇరువర్గాలను శాంతింపజేసిన పోలీసులు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** చెరువులో చేపలు పట్టే అధికారం తమదంటే తమదని మల్యాల, వాగొడ్డు రామన్నపల్లి ముదిరాజ్‌లకు మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. సోమవారం మల్యాల చింతల చెరువులో రామన్నపల్లి ముదిరాజ్ కులస్తులు చేపలు పట్టే క్రమంలో మల్యాల గ్రామస్తులు అడ్డుకోవడంతో ఇరువురి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మల్యాల గ్రామ పంచాయతీ నుంచి వాగొడ్డు రామన్నపల్లి వేరే గ్రామ పంచాయతీగా ఏర్పాటు చెందినప్పటి నుంచి చెరువు వివాదం కొనసాగుతుందని ఆయా గ్రామస్తులు తెలిపారు. మల్యాలలో ముదిరాజ్ కులస్తులు లేకపోవడం వాగొడ్డు రామన్నపల్లిలో ముదిరాజ్ కులస్తులు ఉండడంతో చెరువు మా కులస్తులకే చెందుతుందని రామన్నపల్లి గ్రామస్తులు



వాదిస్తున్నారు. కోర్టు తీర్పు తమకే అనుకూలంగా ఉందని, చెరువుపై సర్వహక్కులు ముదిరాజ్ కులస్తులకే చెందుతుందని స్పష్టం చేస్తున్నారు. మల్యాల గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని తమకే చెందుతుందని, వేరే గ్రామానికి సంబంధమేమిటని ప్రశ్నిస్తున్నారు. ముదిరాజ్ కులస్తులు చెరువులో చేపలు పట్టాలంటే గ్రామ అభివృద్ధి కోసం డబ్బులు ఇవ్వాలంటున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మంచి బుద్ధి ప్రసాదించాలని అంబేద్కర్ విగ్రహానికి శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడైన కోడూరు సమ్మయ్య వినతి పత్రం అందజేశారు. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శంక రపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కోడూరు సమ్మయ్య ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇంటి కోసం ధరఖాస్తు చేసుకున్నాడు. ఇటీవల ఎంపిడిఓ ఇందిరమ్మ ఇళ్లు మంజూరీ అయ్యిందని స్థలాన్ని పరిశీలిం చారు. కాగా మళ్లీ జాబితాలో నుంచి పేరు తొలగించడంతో సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కోడూరు సమ్మయ్య కలిసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వేడుకున్నారు.



ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాదని... నీ ఇష్టం ఉన్న చోట చెప్పుకోమని ఎమ్మెల్యే అనడంత దివ్యా ంగుడైన సమ్మయ్య అవమానానికి గురైనట్లు అందరి ముందు చెప్పుకున్నాడు. అంతటితో కాకుండా కేశపట్నం మెయిన్ రోడ్డు పక్కనున్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తనకు ఇల్లు మంజూరు చేయకుండా అవమానపరిచే విధంగా రాజ్యాంగ రిజర్వేషన్ మీదుగా మానకొండూర్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కవ్వంపల్లి సత్యానారాయణకు మంచి బుద్ధి ప్రసాదించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి సమ్మయ్య వేడుకున్నారు.

## దళితుడిపై దాడి హేయనీయం



**ప్రజాపక్షం/చిగురుమామిడి** : దళిత యువకుడిపై సైదాపూర్ ట్రైనింగ్ ఎస్ఐ విచక్షణ రహితంగా దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ బోయిని వంశీకృష్ణ అన్నారు. సోమవారం చిగురు మామిడి మండల కేంద్రంలో మాట్లాడారు. సైదాపూర్ మండలంలో శనివారం చిరు వ్యాపారం చేసుకునే బత్తుల మహేందర్ అనే దళితు యువకుడిపై ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ అకారణంగా దాడి చేసి అంతటితో ఆగకుండా కులం పేరుతో దూషించిన ఘటనపై బోయిని వంశీకృష్ణ తీవ్రంగా ఖండించారు. పోలీస్ శాఖలో కొంతమంది ట్రైనింగ్ ఎస్సైలు భూవివాదంలో పాలు పంచుకుంటూ ,ఇసుక మాఫియాకు సహకరిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలను దుర్వినియోగపరుస్తూ తన చేతుల్లోకి తీసుకుని ఇష్టమొచ్చిన రీతిగా వ్యవహరిస్తున్న సైదాపూర్ ట్రైనీ ఎస్సై పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు.

## పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని ముస్తాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. మండల సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులు పుచ్చపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి విప్లవ వందనాలు తెలిపారు. ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గీస బిక్షపతి, గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు లోకిని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పల్నాటి బాబు, ప్రధాన కార్యదర్శి లచ్చిగారి రమేష్, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై అందిస్తున్న జీలుగా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు సూచించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం సహకార సంఘం ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద విండో చైర్మన్ బద్దం గోపి, మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్‌కుమార్‌తో కలిసి బోరిగం రాజు రైతులకు జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. అదే విధంగా యామాపూర్ సహకార సంఘం ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద విండో చైర్మన్ అంకతి రాజన్న మండల వ్యవసాయ అధికారితో కలిసి జీలుగా విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, ఏఈవోలు వినోద్, సాగర్, రవళిక, సాయికృప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలా వెంకటరెడ్డి, రైతులు అబ్బడి రాజారెడ్డి, ఇటికాల లింగారెడ్డి, రాజశేఖర్, నవీన్, సీఈవోలు మంత్రి సతీష్, నేమూరీ మహేందర్, సిబ్బంది కుంట రాంప్రసాద్ రైతులు పాల్గొన్నారు.